# జనవరి - 2014
# రాశిఫలాలు
# <u>మిథునం</u>

**మొదటి వారం :** ఆర్థిక పరిస్థితి ఆశాజనకంగా వుంటుంది. ఎంతో కాలంగా మీరు మానసికంగా ఆలోచిస్తున్న ఒకానొక కార్యక్రమం ఈ వారంలో సానుకూలమవుతుంది. ఇంటాబయటా ఈ వారం ఆరంభంలో మంచి వాతావరణంలో ఆనందాన్ని పొందగలుగు తారు. మీ నిర్వహణ, సృజనాత్మకత, ప్రతిభాపాటవాలు, తెలివితేటలు అనుభవానికి తగిన అవకాశాలు మీ ముందుకు వస్తాయి. వారం మధ్య నుండి కొంత ప్రతికూల గ్రహస్థితి ఉంటుంది. ధైర్యంగా ఎదుర్కోగలుగుతారు. అన్యభాషలు నేర్చుకోవాలనే ఆలోచనలు బలపడతాయి. నిత్యం అష్టమూలికా తైలంతో ఇష్టదేవతా సన్నిధిలో దీపారాధన చేయండి.

**రెండవ వారం :** ఆరోగ్య సమస్యలు ఎదురవుతాయి. ఆకస్మిక ప్రయాణాలు కలిసి వస్తాయి. ఆర్థిక పరిస్థితి కొంత నిరాశ కలిగిస్తుంది. అంతర్గత శత్రువులు సమస్యలు సృష్టించినా అధిగమిస్తారు. ఈ వారం శుభాశుభ మిశ్రితంగా ఉంది. కుటుంబ సభ్యులతో సఖ్యత ఏర్పడుతుంది. ఇది మీ ఆనందానికి కారణం అవుతుంది. స్థిరాస్తుల అమ్మకమునకు సరియైన సమయం కాదు. పెద్దగా పరిచయం లేని వారి వలన పనలు పూర్తి కావడం ఆశ్చర్యం కలిగిస్తుంది. గోప్యతకు ప్రాధాన్యత నివ్వండి. సంఘసేవాకార్యక్రమాలకు మీ వంతు సహాయ సహకారాలను అందిస్తారు.

**మూడవ వారం :** స్త్రీ సంబంధమైన తగాదాలు ఏర్పడే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. సంతాన విషయంలో మీరు ఆశించిన శుభ ఫలితాలు కనబడతాయి. ఈ వారంలో సాధ్యమైనంతవరకు ప్రయాణాలను వాయిదా వేయండి. భేదాభిప్రాయాలకు దూరంగా ఉండండి. కుటుంబంలోని వారి కోసం చేసే కొనుగోలు అంచనా లకు మించి ధనవ్యయం సూచిస్తోంది. అధిక శ్రమ, త్రిప్పట ఎదురు కావచ్చు. మీ వినయ విధేయతలు, స్నేహితులను భాగస్వాములను, ఆత్మీయులను ఆకట్టుకుంటాయి. సోదర సోదరీమణులకు మీ ఇంటిలో ఆతిథ్యమిచ్చి గౌరవిస్తారు. నిత్యం నాగసింధూరం ధరించండి.

**నాలుగవ వారం :** ప్రయాణ సమయాలలో వాహనాలు నడిపేటప్పుడు జాగ్రత్త వహించండి. వృత్తి, వ్యాపార, కార్యాలయాలలో స్వల్పమైన ఒడిదుడుకులు చోటుచేసుకున్నా సర్దుబాటు చేసుకొనే విధంగా ఉంటాయి. గ్రహణప్రభావం వలన కొంత ప్రతికూలతను ఎదుర్కొనవలసి వస్తుంది. కుట్టుదిట్టమైన ప్రణాళికలు ఉన్నప్పటికీ సాంకేతిక లోపాలు చోటు చేసుకుంటాయి. అవసరాలకు తగినంత ధనమును కలిగి ఉంటారు. కలిసి ఉంటే కలదు సుఖం అని భావిస్తారు. అందరిని కలుపుకుంటారు. నవగ్రహ దోష నివారణార్థం నిత్యం సర్పదోష నివారణా చూర్ణంతో సర్వరక్షాచూర్ణం కలిపి స్నానమాచరించండి.

# ఫిబ్రవరి - 2014
# రాశిఫలాలు
## మిథునం

**మొదటి వారం :** ఆర్థిక పరిస్థితి ఆశాజనకంగా వుంటుంది. మీకు గౌరవ ప్రతిష్ఠలు పెంపొందుతాయి. సత్కారాలు కూడా లభిస్తాయి. మీ కింద పనిచేసే సహోద్యోగులు, భాగస్వాములు, సోదర, సోదరీమణుల వర్గాల విషయాలో మీ దృష్టిని కేంద్రీకరించవలసి ఉంటుంది. రోజు వారీ దైనందిన కార్యక్రమాలలో మార్పులు కనిపిస్తాయి. ఎన్ని విఘ్నాలు ఎదురైనా ఒక ముఖ్య విషయంలో మీరు ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటారు. మీలోనున్న నైతిక ధర్మం మీకు మరింత ఆత్మతృప్తిని ఇస్తుంది. సంఘసేవా కార్యక్రమాలలో పాల్గొంటారు. ఆధ్యాత్మిక చింతన కలిగి ఉంటారు. నిరాడంబరంగా వ్యవహరిస్తారు.

**రెండవ వారం :** చేయవలసిన పనులు సకాలంలో పూర్తి చేస్తారు. నూతనంగా ప్రభుత్వ వసతి, గృహం, వాహనం మొదలైన వాటికై మీరు చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. సంతానం విషయంలో మీ బాధ్యతలు కొంతవరకు తగ్గుముఖం పడతాయి. కుటుంబంలో చాలా కాలంగా అనుకుంటున్న ఒక కార్యక్రమానికి శ్రీకారం చుడతారు. వివాహాది శుభకార్యాలలో పాలు పంచుకుంటారు. వారాంతంలో నిర్మాణ కార్యక్రమా లకు కొన్ని ఆటంకాలు ఏర్పడవచ్చు. మీ జీవిత భాగస్వామితో చర్చించి ముఖ్య నిర్ణయాలు తీసుకుంటారు.వృత్తి,ఉద్యోగాల పరంగా పురోగతిని సాధించడానికి మార్గాలను అన్వేషిస్తారు.

**మూడవ వారం :** ఈ రాశి వారికి ఈ వారం కొన్ని అనుకూల ఫలితాలు సంభవం. వృత్తి-ఉద్యోగ వ్యాపా రములలో పూర్వము చేసిన ప్రయత్నములు సత్ఫలితాలనిస్తాయి. వ్యవసాయరంగంలో వారికి జాగ్రత్త అవసరం. కోర్టు వ్యవహారాలు, రాజకీయ వ్యవహారములు, లిటిగేషన్ వ్యవహారాలు, పెండింగ్‌లో ఉన్న రిజిస్ట్రేషన్ పనులు సానుకూల పడతాయి. దైవ సంబంధమైన కార్యములలో పాల్గొంటారు. నిత్యమూ అష్టమూలికా తైలంతో దీపారాధన చేయుట వలన మంచి జరుగుతుంది. శ్రమకు తగిన ఫలితం ఎంతో కొంత కనిపిస్తుంది. కొన్ని విషయాలలో గోప్యము అవసరము.

**నాలుగవ వారం :** కళలు, క్రీడలు, చదువులు, మరియు సాంకేతిక కార్యక్రమములకు సంబంధించిన విషయాలలో శ్రద్ధను కనబరుస్తారు. ఉన్నతికి సంబంధించిన విషయాలలో బంధుమిత్రుల సహకారం లభిస్తుంది. పుణ్య క్షేత్రాలను, ఆలయములను సందర్శిస్తారు. ఆరోగ్య, వాహన విషయములలో మెలకువ అవసరం. నూతన వస్తు, వస్త్రాల కొనుగోలు చేస్తారు. స్వల్ప ధనలాభ సూచన. వృత్తి, వ్యాపారాలలో కొన్ని అనుకోని మార్పులు చేసి తద్వారా లాభపడ తారు. విదేశీ సంబంధిత విషయాలు అనుకూలిస్తాయి. జీవిత భాగస్వామితో ఏర్పడిన విభేదాలను పరిష్కరించుకోవడానికి మధ్యవర్తులను ఆశ్రయిస్తారు.

# మార్చి - 2014
# రాశిఫలాలు
# <u>మిథునం</u>

**మొదటి వారం :** దీర్ఘకాలంగా అపరిష్కృతంగా ఉన్న సమస్యలపైన ఈ వారం దృష్టిని సారిస్తారు. స్థిరాస్థుల కొనుగోలు, కట్టడాలు మొదలైన విషయాలు నెమ్మదిగా సానుకూల పడతాయి. మీరు క్రొత్తగా మొదలు పెట్టిన వ్యాపారాలను వృద్ధిలోనికి తీసుకురావడానికి కృషిని ముమ్మరం చేస్తారు. ప్రయాణాలు లాభిస్తాయి. దూరప్రాంతాలలో నున్న వ్యక్తుల నుండి విలువైన వస్తువులు, బహుమతులు అందుతాయి. ఎదుటి వారు తాము చేసిన చిన్నపాటి సహాయాలను భూతద్దంలో చూపి గోరంతను కొండంతగా చెబుతారు. ఆర్థిక ప్రగతిని సాధించగలుగుతారు. మితిమీరిన మంచితనం పనికి రాదని అనుభవపూర్వకంగా తెలుసుకుంటారు.

**రెండవ వారం :** వృత్తి, ఉద్యోగములలో స్థల మార్పిడి కాని, ప్రమోషన్ కాని ఉండ వచ్చు. జాయింట్ వ్యవహారాలలో జాగ్రత్త అవసరం. అజీర్తి వంటివి స్వల్పంగా ఇబ్బందిని కలిగిస్తాయి. వృత్తి, వ్యాపారాలలో తోటి వారి సహాయ సహకారములు మీకు అందుతాయి. ఆకస్మిక సమావేశాలు, సదస్సులు, చర్చలలో పాల్గొంటారు. దూర ప్రాంతాలలోని మిత్రులను కలిసి లాభపడతారు. నిత్యం సర్వరక్షాచూర్ణంతో స్నానమాచరించండి మంచి జరుగుతుంది. సంతాన విద్యా విషయాలపైన దృష్టిని కేంద్రీకరించండి. భగవంతుని మీద భారం వేసి ఒక కీలక నిర్ణయాన్ని అమలు చేయ నిశ్చయించుకుంటారు.

**మూడవ వారం :** దైనందిన జీవితంలో మార్పులను చేస్తారు. కళాసాంస్కృతిక సాంప్రదాయ కార్యక్రమాలలో పాల్గొంటారు. స్త్రీలతో మాట్లాడేటప్పుడు తగు జాగ్రత్తలు పాటించండి. చెల్లించవలసినవి, రావలసినవి మొదలయిన ఆర్థిక అంశాలపైన దృష్టిని సారిస్తారు. లీజులు, లైసెన్సులు పొడిగించబడతాయి. ప్రయాణా లలో నున్న పెద్దల మాట మరువవద్దు. నిత్యం ఆరావళి కుంకుమతో మహాలక్ష్మీదేవిని పూజించండి. వివాహాది విషయాలలో తామరాకు మీద నీటి బిందువు వలె వ్యవహరిస్తారు. నవగ్రహ దోష నివారణార్థం నిత్యం సర్పదోష నివారణా చూర్ణంతో సర్వరక్షాచూర్ణం కలిపి స్నానమాచరించండి.

**నాలుగవ వారం :** శుక్రమౌఢ్యమి కారణంగా నిష్కారణమైన చికాకులు చోటు చేసుకుంటాయి. సమసి పోయినాయి అనుకున్న సమస్యలు పునరావృతమవుతాయి. అయితే ఆత్మస్థైర్యం, మనోబలం చెక్కుచెదరవు. మీరు చేయాలనుకున్న పనులు పూర్తి చేసే వరకు ఇతరులకు చెప్పకండి. సెంటిమెంట్ వస్తుభద్రత పట్ల జాగ్రత్తలు అవసరం. ఆర్థిక వ్యవహారాలో ముడిపడిన పనులను ఈ వారం వాయిదా వేయడం ఉత్తమం. నిత్యం తులసికోటలో నీరు పోసి నాగసింధూరం ధరించండి. నిందను మోయడం కన్నా కొండను మోయటం తేలికని భావిస్తారు. మంచిరోజుల కోసం వేచివుంటారు.

# ఏప్రిల్ - 2014
# రాశిఫలాలు
## <u>మిథునం</u>

**మొదటి వారం :** వృత్తి ఉద్యోగాల పరంగా చెప్పుకోదగిన మార్పులు గోచరించడం లేదు. వ్యాపారస్తులకు ఊరట లభిస్తుంది. ఆధ్యాత్మిక కార్యక్రమాలలో సేవాకార్యక్రమాలలో పాల్గొంటారు. వారాంతం అనుకూలంగా ఉంటుంది. అధిక ధనవ్యయం ఉన్నప్పటికీ ఉపయుక్తమైన ఖర్చులను గ్రహస్థితి సూచిస్తోంది. కాలాన్ని క్షణం వృధా చేయకుండా గడుపుతారు. శక్తికి మించి కష్టిస్తారు. మీ శ్రమ అధికారుల మెప్పును పొందటానికి మాత్రం సమయం పడుతుంది. కుటుంబ వాతావరణం సంతోషకరంగా ఉంటుంది. మానసిక ఉత్సాహాన్ని కలిగిస్తుంది. నిత్యం సిద్ధగంధం ధరించండి.

**రెండవ వారం :** ఆర్థిక పరిస్థితి సంతృప్తికరంగా వుంటుంది. కుటుంబ సభ్యులతో కలిసి ఆనందంగా గడుపుతారు. ఊహించని అవకాశాలు లాభిస్తాయి. కోర్టు కేసులు కీలకమైన మలుపు తిరుగుతాయి. శ్రమకు తగిన ఫలితం దక్కుతుంది. ప్రముఖులను కలుసుకుని ఉపలబ్దిని పొందుతారు. ఆరోగ్యం మెరుగు అవుతుంది. సంఘంలో మీ మాటకు విలువ పెరుగుతుంది. అన్ని విధాలుగా ప్రోత్సాహకరంగా వుంటుంది. చేపట్టిన పనులు చాలా వరకు విజయవంతంగా పూర్తి చేస్తారు. నిత్యం కనకధారా స్తోత్రం పఠించడం ఉపయుక్తం. ఆలోచనాధోరణిలో మంచి మార్పులు ఏర్పడతాయి.

**మూడవ వారం :** ఊహాలోకాలలో విహరిస్తారు. అద్భుతాలు సాధించాలని ఉవ్విళ్లూరు తారు. స్వయం కృతాపరాధములను సరిదిద్దుకునే ప్రయత్నాలు చేయమని సన్నిహితుల నుండి సున్నితమైన మందలింపులను ఎదుర్కొంటారు. నూతన వస్త్రాలను కొనుగోలు చేస్తారు. కొత్తవారితో పరిచయాలు ఏర్పడతాయి. మీలో నిలకడలోపించకుండా జాగ్రత్తలు తీసుకోండి. ఏదిఏమైనా చెప్పుకోదగిన స్థాయిలో ఇబ్బందులు ఏవీ ఏర్పడవు. కొత్తకోర్సులను అభ్యసించాలనుకునే మీ అభిలాష నెరవేరుతుంది. తనఖావస్తువులను విడిపిస్తారు. చతురోక్తులతో సాగే కోర్సులను అభ్యసించాలనుకునే మీ అభిలాష నెరవేరుతుంది.

**నాలుగవ వారం :** సాంకేతిక విద్యలపై దృష్టి సారిస్తారు. చేపట్టిన పనులలో ఆటంకాలు ఎదురు కాగలవు. వాహనం, స్థలాల కొనుగోలు యత్నాలు ఫలించవు. దూరపు బంధువుల నుంచి అందిన సమాచారం కొంత ఊరట కలిగిస్తుంది. ఆరోగ్యసమస్యలు ఏర్పడినా అధిగమిస్తారు. ఈమాసం నిరాశ, నిస్పృహల మధ్యకాలం వెళ్ళదీస్తారు. చిన్ననాటి మిత్రులను కలుసుకుని సహాయం పొందుతారు. సోదరుల, సన్నిహితు లతో అకారణంగా విరోధాలు ఏర్పడవచ్చు. ప్రతి రోజు నాగసింధూరం ధరించుట మంచిది.

# మే - 2014

# రాశిఫలాలు

# మిథునం

**మొదటి వారం :** పొదుపు పథకాలపైన దృష్టిని సారిస్తారు. సరికొత్త వ్యాపారాల ప్రారంభానికి శ్రీకారం చుడతారు. ఎవరిమీద ఆధారపడరు. మీ పనినిన మీరే స్వయంగా చేసుకుంటారు. విదేశీయాన యత్నాలు  విదేశాలలోని మీవారి యోగదాయకమైన స్థితి బాగుంటుంది. పరపతి కలిగిన వారితోటి పరిచయాలు మేలుచేకూరుస్తాయి. లలితకళలలో ప్రావీణ్యతను పొందటానికి శిక్షణా తరగతులలో చేరతారు. మంచి మధ్యవర్తగా వ్యవహరించి ఇరువర్గాల మధ్యన సంఖ్యతను సమకూరుస్తారు. జీవితాన్ని కొత్తకోణంలో చూస్తారు. వృత్తి, ఉద్యోగ వ్యాపారాదులు మీరు ఆశించిన స్థాయిలో ఉంటాయి.

**రెండవ వారం :** ఆర్థిక లావాదేవీలు సంతృప్తికరంగా ఉంటాయి. ఋణబాధలు తొలగుతాయి. అనుకున్నదే తడువుగా పనులు చేపట్టి సకాలంలో పూర్తి చేస్తారు. గృహ నిర్మాణ ఆలోచనలు కలిసి వస్తాయి. కొత్త కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు. ఆరోగ్య సూత్రాలను పాటించడం మంచిది. కుటుంబ సభ్యులతో కలిసి ఉల్లాసంగా గడుపుతారు. విహారయాత్రలు చేస్తారు. సహోద్యోగులతో భేదాభిప్రాయాలు చోటు చేసు కుంటాయి. తెల్లజిల్లేడు వత్తులు అష్టమూలికా తైలంతో దీపారాధన చేయటం చెప్పదగినది. మీ మానసిక స్థితిని అర్థం చేసుకోగలిగిన వారు నిజంగా ఎవరనేది ఈ వారం తెలుసుకోగలుగుతారు.

**మూడవ వారం :** ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా ఉన్నా అవసరానికి ఏదో విధంగా డబ్బు అందుతుంది. ముఖ్యమైన వ్యవహారాలలో ఆటంకాలు ఎదురైనా అధిగమిస్తారు. దూర ప్రాంతాల నుండి ఆహ్వానాలు అందు కుంటారు.వ్యూహాలకు ప్రతివ్యూహాలు అమలు చేస్తారు.  సాంకేతిక విద్యలపై ఆసక్తి చూపుతారు. సంఘంలో కీర్తి పెంపొందుతుంది. జాయింట్ వ్యవహారములో వివాహ సంబంధములో అనుకోని వ్యక్తి సహకరిస్తాడు. క్రయవిక్రయాలను మునుపటికన్నా వేగవంతం చేస్తారు. నిత్యం సిద్ధగంధంతో శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని అర్చించడం చెప్పదగినది.

**నాలుగవ వారం :** వృత్తి వ్యాపారాలకుగాను ప్రోత్సాహం లభిస్తుంది. న్యాయపరమైన చిక్కులలో చిక్కుకున్న మీ వారిని రక్షించవలసిన బాధ్యత మీపై పడుతుంది. కొన్ని పనుల విషయంలో ఓర్పు వహించుట చాలా అవసరము. పెట్టుబడులకు, పాత వస్తువుల మరమ్మత్తులు సంభవముగును. కనుమరుగైన వస్తువులు దొరికే సూచనలు ఉన్నాయి. ఆధ్యాత్మిక, వైజ్ఞానిక కార్యక్రమాలలో పాల్గొంటారు. ధనవ్యయం అధికంగా ఉంటుంది. ఆశించిన ఋణాలు కొంత జాప్యం మీదట లభిస్తాయి. దురభ్యాసాల వైపు మనస్సు మళ్ళకుండా జాగ్రత్తలు వహించడం, లోకం పోకడను తెలియజేసే విధంగా ఒక సంఘటన చోటు చేసుకుంటుంది.

# జూన్ - 2014
# రాశిఫలాలు
## <u>మిథునం</u>

**మొదటి వారం :** భూవివాదాలు కుటుంబ సమస్యలు పరిష్కారం కాగలవు. చేపట్టిన పనులలో విజయం సాధిస్తారు. ఆర్థిక పరిస్థితి ఆశాజనకంగా ఉంటుంది. ఋణ వత్తిడులు తొలగి మానసిక ప్రశాంతత లభిస్తుంది. సన్నిహితులు, సోదరులలో విభేదాలు పరిష్కారమవుతాయి. దూరపు బంధువుల నుండి ముఖ్య సమాచారం అందుకుంటారు. వాహనాల విషయంలో కొంత మెలకువ అవసరం. జీవిత భాగస్వామి సలహాలతో కొన్ని పనులు పూర్తి చేస్తారు. విలువైన వస్తువుల భద్రత పట్ల జాగ్రత్త వహించండి. నరదృష్టి అధకంగా ఉంటుంది. అష్టమూలికా గుగ్గిలంతో గృహంలో ధూపం వేయండి.

**రెండవ వారం :** కుటుంబ సమస్యలు ఏర్పడినా ముందుకుసాగి అధిగమిస్తారు. కీలక నిర్ణయాలపై ఆచితూచి వ్యవహరించండి. ఆర్థిక పరిస్థితి సంతృప్తికరంగా ఉన్నా ఋణాలు చేయాల్సి ఉంటుంది. దీర్ఘకాలిక సమస్యలు కొంత మేరకు పరిష్కారం కాగలవు. ప్రతి రోజు సరస్వతి తిలకం ధరించండి. వాహనాలు, ఆరోగ్య విషయాలలో మాత్రము కాస్త మెలకువ అవసరం. శుభకార్యాలు సానుకూల పడతాయి. ప్రింటింగ్ స్టేషనరీ వ్యాపారస్తులకు అనుకూలంగా ఉంటుంది. మానవతాదృక్పథంతో శక్తికి మించి ఒకరికి సహాయం చేస్తారు. జీవితం మూసపోసినా విధంగా సాగుతోందని భావిస్తారు.

**మూడవ వారం :** పనులలో ఆటంకాలు ఎదురై చికాకు కలిగించవచ్చు. కుటుంబ, ఆరోగ్య సమస్యలు ఎదురైన అధిగమిస్తారు. పట్టుదలతో ముఖ్యమైన వ్యవహారాలు పూర్తి చేస్తారు. ఆలోచనలు మాత్రం స్థిరంగా ఉండవు. కొత్త వస్తువులు, గృహం, స్థలం కొనుగోలు యత్నాలు వాయిదా వేస్తారు. వృత్తి వ్యాపారాలలో ఆటుపోట్లు తప్పవు. పండితులు, ప్రము ఖులను కలుస్తారు. ఆర్థిక లావాదేవీలు అంతంత మాత్రంగా ఉంటాయి. రుణ ఒత్తిడులు ఉంటాయి. ఎర్రవత్తులు అష్టమూలికా తైలంతో కలిపి దీపారాధన చేయటం చెప్పదగినది.

**నాలుగవ వారం :** చేపట్టిన పనులు నిదానంగా పూర్తి కాగలవు. దీర్ఘకాలిక సమస్యలు పరిష్కారమవుతాయి. ఆర్థిక పరిస్థితి సంతృప్తికరంగా ఉన్నా కుటుంబ, ఆరోగ్య సమస్యలు ఎదురవుతాయి. సహోద్యోగులతో అకారణంగా విరోధాలు ఏర్పడవచ్చు. అష్టమూలికా గుగ్గిలంతో ధూపం వేయటం శ్రేయస్కరం. షేర్లు, భూముల క్రయవిక్రయాలలో కొంత మెలకువ అవసరం. సంఘ సేవా కార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటారు. దేవాలయ సందర్శనం చేసుకుంటారు. వారాంతంలో అనుకూలమైన మార్పులు గోచరిస్తు న్నాయి. సన్నిహిత వర్గం మరింత చేరువ అవుతుంది.

# జూలై - 2014
# రాశిఫలాలు
## <u>మిధునం</u>

**మొదటి వారం :** ఆర్థిక పరిస్థితి నిరాశ కలిగించినా అవసరాలకు ఏదో విధంగా డబ్బు అందుతుంది. కుటుంబ సమస్యలు పరిష్కారం కాగలవు. మీ శక్తి సామర్థ్యాలు వెలుగులోనికి రాగలవు. వృత్తి ఉద్యోగాలలో మంచి మార్పులు చోటు చేసుకుంటాయి. షేర్లు, భూములు క్రయ విక్రయాలలో ఆశించిన లాభాలు అందుతాయి. గృహం, స్థలాలు కొనుగోలు యత్నాలు ఫలిస్తాయి. శత్రువులు సైతం మిత్రులుగా మారి సహకారం అందిస్తారు. రాజకీయ, సాంకేతిక రంగాలలోని వారికి అనుకూలంగా ఉంటుంది. నవగ్రహ దోష నివారణార్థం నిత్యం సర్పదోష నివారణా చూర్ణంతో సర్వరక్షాచూర్ణం కలిపి స్నానమాచరించండి.

**రెండవ వారం :** మీ వ్యక్తిగత విషయములను బయటకు వెల్లడి చేసే వ్యక్తులతో జాగ్రత్తగా ఉండండి. బాధ్యతలు అధికమవడం వలన శ్రమ అధికంగా ఉంటుంది. ఆర్థిక వ్యవహారాలు అనుకూలంగా ఉంటాయి. చిన్నచిన్న వివాదాలు చిలికి చిలికి గాలివానగా మారకుండా జాగ్రత్తలు వహించండి. విస్తృతమైన చర్చలను సాగిస్తారు. మంచి మాటతీరును కనబరుస్తారు. నలుగురితో నారాయణ, పదుగురితో గోవింద అన్న విధంగా మీ ప్రవర్తన, నడవడిక ఉంటాయి. జీవితభాగస్వామితో ఏర్పడిన విభేదాలు తొలగిపోతాయి. ఈ రాశి విద్యార్థినీ విద్యారులు అధికంగా శ్రమించవలసి వస్తుంది.

**మూడవ వారం :** ఊహించని సమస్యలు తప్పక పోవచ్చు. కీలక నిర్ణయాలలో ముఖ్యుల సలహాలు పాటిస్తారు. వివాదాలకు దూరంగా ఉండటం మంచిది. ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా ఉంటుంది. బంధువులు, మిత్రులతో విభేదాలు ఏర్పడతాయి. ఒప్పందాల విషయంలో ఆచితూచి వ్యవహరించండి. వృత్తి వ్యాపారాలలో మరింత శ్రద్ధ అవసరం. గ్రహణ జాగ్రత్తలు పాటించడం అన్ని విధాలా చెప్పదగినది. పేనుకు పెత్తనమిస్తే తలంతా కొరికిందన్న చందంగా ఇతరులకు బాధ్యతలను అప్పగించడం వలన కష్టపడి నష్టపోవలసిన పరిస్థితి ఏర్పడుతుంది.

**నాలుగవ వారం :** కుటుంబ ఆరోగ్య సమస్యలు కొంత ఉపశమిస్తాయి. ముఖ్యమైన పనులు సన్నిహితుల సహకారంతో పూర్తి చేస్తారు. ఆలోచనలకు కార్యరూపం ఇస్తారు. నూతన కార్యక్రమాలు చేపడతారు. గృహం, వాహన కొనుగోలు యత్నాలు ఫలిస్తాయి. సోదరుల నుంచి ధనలాభం పొందుతారు. నూతన ఒప్పందాలు పరిష్కారం చేసుకోగలుగుతారు. సంతృప్తికరమైన ఫలితాలను సాధించలేకపోతారు. ఇందుకు ప్రత్యేక కారణాలు ఉండవు. ఎదుటి వారు మీరు చెప్పేది ఆసాంతం వినకుండా మీ మీద నిందలు వేయడం అసహనానికి గురి చేస్తుంది.

# ఆగస్టు - 2014

# రాశిఫలాలు

## మిథునం

**మొదటి వారం :** మిత్రుల ద్వారా అందిన విలువైన సమాచారం ఆధారంగా నూతన ప్రణాళికలు ఏర్పరచు కుంటారు. కుటుంబ సమస్యల నుండి బయటపడతారు. ఆస్తి వివాదాలు పరిష్కారమై లబ్ధి పొందుతారు. జీవితాశయం నెరవేరుతుంది. వృత్తి వ్యాపారాలు అనుకూలంగా వుంటాయి. ఉద్యోగులకు పదోన్నతులు లభిస్తాయి. ఆర్థిక ప్రయోజనాలు పొందుతారు. కళలు, రాజకీయ, రంగాలలోని వారికి సన్మానయోగం. భూముల క్రయవిక్రయాలలో లాభాలు పొందుతారు. వివాహాది శుభకార్యాలు సానుకూల పడతాయి. నిత్యం అష్టమూలికాతైలంతో మహాలక్ష్మీదేవి సన్నిధిలో దీపారాధన చేయండి.

**రెండవ వారం :** మంచి ఫలితాలను సాధించాలంటే, మంచి పరిచయాలు కూడా అవసరమేనని భావిస్తారు. ఆదిశగా దృష్టిని సారిస్తారు. మంచి చెడులను విశ్లేషించుకొని అడుగులను జాగ్రత్తగా ముందుకు వేస్తారు. మీ పరోక్షంలో జరుగుతున్న అన్యాయాలు వెలుగు చూస్తాయి. బ్యాంక్ ఋణాలు మంజూరవుతాయి. ముఖ్యపత్రములను పోగొట్టుకొనుట లేక తాత్కాలికముగా కనబడకపోవుట వంటి సమస్యలు స్వల్పంగా ఇబ్బందులను కలిగిస్తాయి. ఒక సమస్య తీరితే మరో సమస్యను పరిష్కరించుకొనవలసి వస్తుంది. ఇటువంటి సంఘటనలు సహనానికి పరీక్షగా నిలుస్తాయి. నిత్యం అష్టమూలికాగుగ్గిలంతో ధూపం వేయండి.

**మూడవ వారం :** దేవాలయ సందర్శనం చేసుకుంటారు. కుటుంబ సభ్యులతో కలిసి ఆనందంగా కాలాన్ని గడపగలుగుతారు. రచన ప్రాధాన్యంగా కలిగినటువంటి రంగంలోని వారికి నూతన అవకాశాలు లభిస్తాయి. నూతన పరిచయాలు ఏర్పడతాయి. ఉపయుక్తంగా పరిణమిస్తాయి. మంచి చెడులను విడమరచి చెప్పే సన్నిహిత వర్గం అందుబాటులో ఉంటారు. వృత్తి, ఉద్యోగ వ్యాపారాల పరంగా చెప్పుకోదగిన ఒడిదుడుకులేవీ ఏర్పడవు. తినకపోతే నీరసం, తింటే ఆయాసం అన్న విధంగా ఆరోగ్యం ఇబ్బంది పెడుతుంది. శ్రద్ధాభక్తుల తోటి శ్వేతార్కగణపతిని పూజించడం మీకు చెప్పదగిన సూచన. సంతాన పురోభివృద్ధి బాగుంటుంది.

**నాలుగవ వారం :** ఇంటాబయటా ప్రోత్సాహకరమైన పరిస్థితి వుంటుంది. సంఘసేవా కార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటారు. కుటుంబ సభ్యులతో కలిసి ఆనందంగా గడుపుతారు. జీవిత భాగస్వామి సహాయ సహకారాలను అందుకుంటారు. ఇంటర్వ్యూలకు హాజరవుతారు. వృత్తి, వ్యాపారాలలో అభివృద్ధిని సాధిస్తారు. ప్రయాణాలలో నూతన వ్యక్తులతో పరిచయాలు ఏర్పడతాయి. నిత్యం రుద్రకవచం పారాయణ చేయండి. మీకు ఇష్టం లేని పనిని ఇతరుల వత్తిడి మేరకు గత్యంతరం లేక చేయవలసి వస్తుంది. గ్రంధాలను అధ్యయనం చేస్తారు. రచనా వ్యాసంగాలను సాగిస్తారు.

# సెప్టెంబరు - 2014
# రాశిఫలాలు
# <u>మిథునం</u>

**మొదటి వారం :** ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా వుంటుంది. కోపతాపాలకు దూరంగా వుండండి. ఇంద్రాణి రూపు ధరించటం మంచిది. బంధుమిత్రుల సలహాలు తీసుకుంటారు. మనోనిబ్బరంతో ముందడుగు వేసి ముఖ్యమైన వ్యవహారాలు పూర్తి చేస్తారు. గృహం, వాహనాలు కొనుగోలు యత్నాలు సాగిస్తారు. ఉద్యోగ ప్రయత్నాలు ఫలిస్తాయి. కుటుంబ సభ్యుల సహాయ సహకారాలు అందుతాయి. వృత్తి,వ్యాపారాలలో మార్పులు వుంటాయి. క్రయవిక్రయాలలో స్వల్ప లాభాలు పొందుతారు. పొగడ్తలకు లొంగిపోతారు వాటి వెనుక దాగి ఉన్న లోగుట్టును పసిగట్టరు.

**రెండవ వారం :** ఈవారం ఆర్థిక లావాదేవీలు లాభసాటిగా సాగుతాయి. సోదరులు, మిత్రుల నుండి విలువైన సమాచారం అందుకుంటారు. అనుకోని ఆహ్వానాలు ఆశ్చర్యపరుస్తాయి. కొత్త వస్తువులు, వస్త్రాలు కొనుగోలు చేస్తారు. వాహన సౌఖ్యం పొందుతారు. మాటల చాతుర్యంతో ఎదుటి వారిని ఆకట్టుకొని పనులు పూర్తి చేస్తారు. వివాదాలకు కోపతాపాలకు దూరంగా ఉండండి. కోర్టుకు సంబంధిత విషయాలలో అనుకూల ఫలితాలు సాధిస్తారు. కొత్త వ్యాపారాలను ప్రారంభించడానికి గాను కావలసిన వనరులను సమకూర్చుకునే యత్నాలను ప్రారంభిస్తారు. నిత్యం కాలభైరవాష్టకం పఠించండి.

**మూడవ వారం :** ఆత్మ విమర్శ చేసుకుంటారు. ఆలోచనలలో మునిగిపోతారు. ఆధ్యాత్మిక కార్యక్రమాల పట్ల ఆసక్తిని కనబరుస్తారు. ఒకప్పుడు ఉత్సాహంగా, ఒకప్పుడు నిరుత్సాహంగా ఉంటారు. ఇందుకు చెప్పుకోదగిన కారణాలుండవు. యాంత్రికంగా పనులను పూర్తి చేస్తారు. సహోద్యోగులతో సఖ్యత ఏర్పడుతుంది. శుభకార్యాలు, శుభకార్య సంబంధిత ప్రసంగాలు ఫలవంతంగా సాగుతాయి. ప్రయాణాలు అలసటకు గురి చేస్తాయి. వారాంతంలో నూతన నిర్ణయాలను తీసుకుంటారు. ఆరంభశూరత్వంతో మీ సన్నిహిత వర్గం నూతన కార్యక్రమాలకు శ్రీకారం చుట్టడం మీ మనసుకు కష్టం కలిగిస్తుంది.

**నాలుగవ వారం :** బహిరంగ సమావేశాలలో పాల్గొంటారు. వస్త్ర,వడ్రంగి, ఫాస్ట్‌ఫుడ్ వ్యాపారస్తులకు అను కూలంగా ఉంటుంది. అర్థంలేని రాజకీయాలతో కాలాన్ని వ్యర్థంగా గడుపుతున్న వారిని హెచ్చరిస్తారు. బాధ్యతలను సమర్ధవంతంగా నిర్వహిస్తారు. ఋణాలు ఇవ్వడం, ఋణాలు తీసుకోవడం రెండూ కలిసి రావు. కష్టించి పనిచేసే తత్వాన్ని పెంచుకుంటారు. అదృష్టాన్ని పెద్దగా నమ్మరు. సంగీత, సాహిత్యాల పట్ల ఆసక్తిని కనబరుస్తారు. పట్టుదలతో శ్రమించి వృత్తి, వ్యాపారాల పరంగా స్వల్పమైన అభివృద్ధిని కనబరుస్తారు. నిత్యం అష్టమూలికా తైలంతో లక్ష్మీతామర వత్తులనుంచి దీపారాధన చేయడం చెప్పదగినది.

# అక్టోబరు - 2014
# రాశిఫలాలు
## <u>మిథునం</u>

**మొదటి వారం :** పలుకుబడి కలిగిన వ్యక్తులను కలుసుకొని సహాయం పొందుతారు. మీలోని ప్రతిభాపాటవాలు వెలుగులోకి వస్తాయి. ఆర్థికాభివృద్ధి సాధిస్తారు. కుటుంబ సమస్యలు తీరి ప్రశాంతత పొందుతారు. గృహ నిర్మాణాలోచనలు కలిసి వస్తాయి. వాహన యోగం పొందుతారు. ఆకస్మిక ప్రయాణాలు చేసి తద్వారా లాభపడతారు. విద్యార్థినీ, విద్యార్థులు పోటీపరీక్షలలో విజయం సాధిస్తారు. ఇన్నాళ్లుగా మీ మనస్సులో దాగివున్న భయము, భ్రాంతి నిష్కారణమైనవేనని తేలిపోతుంది. మనస్సు తేలికపడుతుంది. మీ అలవాట్లలో మార్పులను గ్రహస్థితి సూచిస్తోంది. నిత్యం నాగసింధూరం ధరించండి.

**రెండవ వారం :** వృత్తి, వ్యాపారాలలో ప్రోత్సాహం లభిస్తుంది. కళలు, వైద్యరంగాల లోని వారికి అనుకూలం. సంగీత, సాహిత్యాలపై ఆసక్తి చూపుతారు. నూతన కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు. ఆర్థిక పరిస్థితి అనుకూలంగా వుంటుంది. కుటుంబ సభ్యులను కలిసి ఉల్లాసంగా గడుపుతారు. మీ శత్రువర్గం మీపై చేయు దుష్ప్రచారాలను సమర్ధవంతంగా త్రిప్పికొట్టగలుగుతారు. బదిలీ యత్నాలను ముమ్మరం చేస్తారు విలాసవంతమైన జీవితాన్ని గడపడానికి గాను ఉవ్విళ్లూరుతారు. రావలసిన బకాయిలు కొంతవరకు చేతికంది వస్తాయి. పోస్ట్‌పోన్ డేటెడ్ చెక్‌లను అందుకుంటారు. వైద్యుని మార్పు చేస్తారు.

**మూడవ వారం :** దీర్ఘ కాలిక కోర్టు కేసుల నుండి బయటపడతారు. మానసిక ప్రశాంతత పొందుతారు. సన్నిహితులు, మిత్రులను కలిసి సంతోషంగా గడుపుతారు. గృహం, వాహనాలు కొనుగోలు యత్నాలు చేస్తారు ఆరోగ్యం పట్ల మెలకువ అవసరం. మాటల చాతుర్యంతో అందరినీ ఆకట్టుకుంటారు సహోదరీ వర్గానికి మీ వంతు సహాయ సహకారాలను అందిస్తారు. భూ వివాదాలు తీరి లబ్ధి పొందుతారు. రాజకీయ రంగాలలోని వారికి అనుకూలంగా వుంటుంది. వృత్తి పరంగా కొత్త విశేషాలను తెలుసు కుంటారు. వ్యాపారంలో లాభాలు రొటేషన్ల రూపంలో ఉంటాయి.

**నాలుగవ వారం :** విద్యా వాణిజ్య రంగములలో ప్రోత్సాహకర వాతావరణము నెలకొంటుంది. ఈవారం అతిథి మర్యాదలకు అధికంగా ఖర్చు చేస్తారు. పిల్లలకు వివాహ విషయముల ప్రస్తావన వస్తుంది. తత్ సంబంధీకుల స్వతంత్ర నిర్ణయములు ఇబ్బందిని కలిగించ వచ్చును. విరాళములు, చందాలు, ఋణములు, పన్నులు వీటి విషయములలో ఒత్తిడి అధికమవుతుంది. గత స్మృతులను గుర్తుకు తెప్పించే సంఘటనలు జరుగుతాయి. రహస్య సమాచారము తెలుస్తుంది. పథకము ప్రకారము పనులను ప్రారంభిస్తారు. ఋణ యత్నములు ఫలిస్తాయి. జీవితభాగస్వామి సలహాలను ఆచరణలో పెడతారు.

# నవంబరు - 2014
# రాశిఫలాలు
## <u>మిథునం</u>

**మొదటి వారం :** ముఖ్యమైన పనులను విజయవంతంగా పూర్తి చేస్తారు. పట్టుదలతో ముందుకు సాగుతారు. ఋణాలు తీరుస్తారు. గృహ ప్రవేశాది శుభకార్యాలను అనుకున్న విధంగా పూర్తి చేయగలుగుతారు. ఆదాయ వ్యయాలు సరిసమానంగా ఉంటాయి. పుణ్యక్షేత్రాలను సందర్శిస్తారు. ఉన్నతాధికారులతో మాట్లాడేటప్పుడు సంయమనం పాటించండి. విదేశీయాన ప్రయత్నాలు కలిసి వస్తాయి. లలిత కళల పట్ల అభిరుచిని కనబరుస్తారు. కొన్ని సందర్భాలలో అభిప్రాయ భేదాలు చోటు చేసుకునే సూచనలున్నాయి. అన్యభాషలు నేర్చుకోవాలనుకునే మీ అభిలాష ప్రయత్నం మీద సానుకూల పడుతుంది. నవగ్రహ దోష నివారణార్థం నిత్యం సర్వదోష నివారణా చూర్ణంతో సర్వరక్షాచూర్ణం కలిపి స్నానమాచరించండి.

**రెండవ వారం :** అదనపు ఆదాయ మార్గాలు లభిస్తాయి. అయితే ఇది తాత్కాలికమైనవి అయివుంటాయి. ఊహాజనితమైన మాటలతో మిమ్మల్ని నమ్మించడం కష్టతరమని ఇతరులు తెలుసుకోగలుగుతారు. ఉన్నతాధికారులు మీ శ్రమను గుర్తస్తారు. తనఖావస్తువులను విడిపించుకోగలుగుతారు. కోర్టు వ్యవహారాలు వాయిదాలలో ఉంటాయి. తోటలు కొనాలనుకునే మీ ఆలోచనలకు రూపం కల్పించడంలో కృతకృత్యులవు తారు. నరదృష్టి అధికంగా ఉంటుంది. సెల్ఫ్‌డ్రైవింగ్‌లో జాగ్రత్తలు అవసరం. క్రమశిక్షణకు ప్రాధాన్యతనిచ్చి లాభపడపతారు. నిత్యం సిద్ధగంధంతో శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని పూజించండి.

**మూడవ వారం :** కుటుంబ ఆరోగ్య సమస్యలు ఎదురైనా అధిగమిస్తారు. ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా వుంటుంది. నిత్యం అరటినార వత్తులతో దీపారాధన చేయటం అన్ని విధాలా శ్రేయస్కరం. కీలక నిర్ణయాలలో స్వంత ఆలోచనలు చేయటం మంచిది. అరుదైన ఆహ్వానాలు అందుకుంటారు. సంఘంలో పలుకుబడి కలిగిన వ్యక్తులతో పరిచయాలు ఉపకరిస్తాయి. సెంటిమెంట్ వస్తు భద్రతపట్ల జాగ్రత్తలు అవసరం. మానసిక, శారీరక శ్రమ అధికంగా ఉండటం వలన కొన్ని సందర్భాలలో ఏకాగ్రత లోపిస్తుంది. ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని ఒక వర్గానికి కావాలని చేరువ కావడానికి ప్రయత్నాలు చేస్తారు.

**నాలుగవ వారం :** అడిగిన వారికి కాదనకుండా మీ పరిధులను అనుసరించి తగు సహాయ సహకారాలను అందిస్తారు. ప్రజా సంబంధాలు అధికంగా కలిగిన వ్యాపారస్తులకు అనుకూలంగా ఉంటుంది. సాఫ్ట్‌వేర్ రంగంలోని వారికి నూతన అవకాశాలు కలిసి వస్తాయి. సంతాన విద్యా విషయంలో ప్రత్యేక శ్రద్ధను కనబరుస్తారు. మదుపు చేసిన ధనాన్ని కొత్తపెట్టుబడులకు గాను పెట్టుబడిగా పెట్టే అవకాశాలున్నాయి. తనఖాలను విడిపించగలుగుతారు. చాలా సందర్భాలలో మీ అంచనాలు తారుమారు అవుతాయి. నిత్యం ఆరావళి కుంకుమతో మహాలక్ష్మీ అమ్మవారిని పూజించడం చెప్పదగిన సూచన.

# డిసెంబరు - 2014
# రాశిఫలాలు
## మిథునం

**మొదటి వారం :** రాబడికన్నా ఖర్చులు అధికంగా ఉంటాయి. వస్త్ర వ్యాపారస్తులు, ఫైనాన్స్‌రంగంలోని వారు మెలకువతో వ్యవహరించవలసి ఉంటుంది. నూతన కార్యక్రమాలను వాయిదా వేయడం మంచిది. మీ మనస్సులోని భావాలను ఇతరులకు తెలియనివ్వకండి. చిన్న చిన్న వివాదాలు చిలికి చిలికి గాలివానగా మారకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోండి. ఉద్యోగస్తులకు అనుకూలంగా ఉంటుంది. పనులు నిదానంగా సాగినప్పటికీ ప్రయోజనాలు పదిలంగా ఉంటాయి. భగవంతుని మీద భారం వేసి మీ శక్తికి మించిన నిర్ణయాలను అమలు చేసే సూచనలున్నాయి. నిత్యం కనకధారాస్తోత్రం పఠించండి.

**రెండవ వారం :** కీడెంచి మేలెంచమన్న విధంగా ఆలోచనా శైలి ఉంటుంది. పాత సమస్యలు కొత్త కోణంలో తారసపడతాయి. ఆరోగ్యం నలతగా ఉంటుంది. వృత్తి, ఉద్యోగ వ్యాపారాల పరంగా కొత్త విశేషాలేవీ చోటు చేసుకోవు. జమాఖర్చులను ఎప్పటికప్పుడు సరిచూసుకుంటారు. నేర్పుగా ఆర్థిక సర్దుబాట్లను చేసుకోగలుగుతారు. శుక్రమౌఢ్యమి కారణంగా స్త్రీలతో విభేదాలు ఏర్పడే సూచనలున్నాయి. పుకార్లు ప్రచారంలో ఉంటాయి. వ్యక్తిగత హోదాకు మాత్రం మచ్చ ఏర్పడదు. ఎడ్డెమంటే తెడ్డెమనే వారితో ముఖాముఖి చర్చించవలసి రావడం తలనొప్పిగా పరిణమిస్తుంది.

**మూడవ వారం :** వ్యాపారస్తులకు మధ్యస్త ఫలితాలు గోచరిస్తున్నాయి. నూతన అవకాశాలు లభిస్తాయి. కీలకమైన నిర్ణయాలు తీసుకునేటప్పుడు నిష్ణాతుల సలహాలను పరిగణలోనికి తీసుకొనండి. అగ్రిమెంట్లు ముఖ్యమైన సంతకాలు చేసేటప్పుడు సాంకేతిక లోపాలు చోటు చేసుకోకుండా జాగ్రత్త పడండి. సినీ,కళా,సాహిత్య రంగాలలోని వారు భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని తాత్కాలికంగా ఏర్పడుతున్న అవాంతరాలను పరిగణలోనికి తీసుకొనక పోవడం మంచిది. వృధా ఖర్చులను గ్రహస్థితి సూచిస్తోంది. నిత్యం గోవును పూజించడం రుద్రకవచం పఠించడం శ్రేయస్సును చేకూరుస్తాయి.

**నాలుగవ వారం :** ఈ వారం ముఖ్యమైన చర్చలను, ముఖ్యమైన అన్ని విషయాలను సాధ్యమైనంతవరకు తాత్కాలికంగా వాయిదా వేసుకోవడం మంచిది. క్లిష్టతరమైన కార్యక్రమాలు మినహా తేలికగా సాగేటటువంటి వ్యవహారాల పైన దృష్టిని సారిస్తే లాభపడగలుగుతారు. సేవా కార్యక్రమాలలో పాలుపంచుకుంటారు. వినోదాలకు, ఎక్కువ ప్రాముఖ్యతనిస్తారు. కుటుంబ సభ్యుల సహాయ సహకారాలను సంపూర్ణంగా అందుకుంటారు. నవగ్రహ దోష నివారణార్థం నిత్యం సర్పదోష నివారణా చూర్ణంతో సర్వరక్షాచూర్ణం కలిపి స్నానమాచరించండి.